

**విశాఖపట్నం సిటీ, జూన్ 2 (యదార్థవాది):** కేజిహెచ్ లోని బాబాజీ కొండపై వేంచేసి ఉన్న శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం వార్షిక కళ్యాణోత్సవా లలో భాగంగా ఇరువది మంది వేద ఋత్విక్కులచే సదస్యం వైభవం గా జరిగింది. చతుర్వేదాలు పారాయణంలో వేద మంత్రాలు శ్రావ్యంగా పఠనం చేయడంతో భక్తులు ఆనందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు పి.నరసింహామూర్తి హాజరు అయిన జిల్లా దేవదాయ శాఖ సహాయ కమీషనర్ కే.శిరీషకు వేదాశీర్వచనం చేసారని దేవస్థానం కార్యనిర్వాహనాధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలిపారు.

## అంబర్ పేటలో దశాబ్ది వేడుకలు



**అంబర్ పేట్, జూన్ 2 (యదార్థవాది)** అంబర్ పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని అంబర్ పేట మున్సిపల్ గ్రౌండ్‌లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే అలీ కేఫ్ చౌరస్తా, గోల్నాకలోని డీ మార్ట్, బాగ్ అంబర్ పేటలోని రెడ్ బిల్డింగ్, నల్లకుంట ఫీవర్ హాస్పిటల్ చౌరస్తా, కాచిగూడలోని లింగంపల్లి చౌరస్తాలలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజల్లో ఉద్యమ కాంక్షను రగిలించి, అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. ఉద్యమంలో అనేక పోరాటాలు, త్యాగాలతో మనందరం తెలంగాణ సాధించడం జరిగిందని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ జరిగి 9 సంవత్సరాలు పూర్తయి దశాబ్దంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఎమ్మెల్యే తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్లు విజయ్ కుమార్ గౌడ్, దూసరి లావణ్యశ్రీనివాస్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు, పెద్ద ఎత్తున ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గీతమ్ లో.. క్యాంపస్ జిమ్



**హైదరాబాద్, జూన్ 2 (యదార్థవాది):** గీతం హైదరాబాద్ ప్రాంగణంలోని ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో విద్యార్థుల కోసం నూతనంగా ఏర్పాటుచేసిన 'క్యాంపస్ జిమ్'ను ప్రోవీసీ (క్యాంపస్ లైఫ్) డాక్టర్ కె.గౌతమరావు శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన శరీరానికి, దాని ఫిట్నెస్ కోసం విద్యార్థులు, అధ్యాపకులకు జిమ్ అవసరమని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆరోగ్యవంతమైన మనస్సు, శరీర వికాసానికి ఇది ఎంతో అవసరమని, ప్రతిరోజూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని పూర్తి ఆరోగ్యంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. క్యాంపస్ జెమ్ ఖరీదెన ట్రెడ్ మిల్ సహా ఆధునిక పరికరాలను అమర్చారు. న్యాయామశాల షెడ్యూలు ప్రకారం విద్యార్థులు దీనిని వినియోగించుకోచ్చని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డెరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ బిజినెస్ డెరెక్టర్ వినయ్ కుమార్ అస్పరాజు, స్పోర్ట్స్ డైరెక్టర్ అరుణ్ కార్తీక్, మానవ వనరుల విభాగం డైరెక్టర్ ఆర్.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఘన సన్మానం



**బాగ్ అంబర్ పేట్, జూన్ 2 (యదార్థవాది):** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తొలి మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు ఘనసన్మానం జరిగింది. శుక్రవారం బాగ్ అంబర్ పేట డివిజన్ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సామాజిక కార్యకర్త,న్యాయవాది శ్రీకాంత్ ఆధ్వర్యంలో అంబర్ పేట నియోజకవర్గంలోని పలువురు తెలంగాణ ఉద్యమకారులను శాలువాలతో సత్కరించి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అంబర్ పేట నియోజకవర్గం జేఏసి పాత్ర గొప్పదని కొనియాడారు. ఉద్యమకారులు పోరాట స్ఫూర్తిని,త్యాగాలను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో వారిని సన్మానించడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా 1969 ఉద్యమకారుడు ఉప్పు సుధాకర్, మలి దశ తెలంగాణ జేఏసీ ఉద్యమకారుడు సతీష్ ముదిరాజ్, జేఏసీ కన్వీనర్ రూబీ స్టీవెన్సన్,కార్మిక జేఏసీ నేత శివకుమార్ గుప్తా, ఉద్యమకారులు జహంగీర్ సూర్య వంశీ, అచ్చిని రమేష్, బంగారు శీను, తవిటి వెంకటేష్ ముదిరాజ్, రాజు తదితరులను సన్మానించారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాంగ్రెస్ ప్రభుత్వంలో సోనియాగాంధీతోనే సాధ్యమైందని అన్నారు.ఎందరో అమరవీరుల త్యాగాలను, ఆత్మ బలిదానాలను దృష్టిలో పెట్టుకొని 2009 డిసెంబర్ 9న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై సోనియాగాంధీ కీలక ప్రకటన చేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు.గొప్ప గొప్ప సంస్కరణలన్ని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరిగాయని స్వాతంత్ర ఏర్పాటు నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకూ కాంగ్రెస్ పాత్ర లిఖించదగినదని అన్నారు.కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పులు పాలు



చేశాడన్నారు.ప్రజల కోరుకుంటున్న బంగారు తెలంగాణ కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజల ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో చావా వేణు,కోన ధనికుమార్, దారా బాలరాజు తూమాటి నవీన్ రెడ్డి,దుంప వెంకటేశ్వర్ రెడ్డి,బాణావత్ వెంకటరమణ, కర్నాటి రామారావు,షేక్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

### దళిత జాతి ముద్దుబిడ్డలు..

## అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాల ఏర్పాటు అభినందనీయం




మందకృష్ణ మాదిగ

**మధిర, జూన్ 2 (యదార్థవాది):** భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్,భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ దళిత జాతి ముద్దు బిడ్డలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు.గురువారం రాత్రి మండల పరిధి ఇల్లూరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ విగ్ర ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరైన మందకృష్ణ మాదిగ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కృష్ణ మాదిగ మాట్లాడుతూ,సమాజ స్థాపన కోసం నిరంతరం పాటుపడిన త్యాగధనులను స్మరించుకుంటూ వారి విగ్రహాలను గ్రామంలో ఒకే చోట ఆవిష్కరించుకోవడం అభినందనీయమని కొనియాడారు. అంబేద్కర్ అంటే ఒక చైతన్యం,బడుగు బలహీన వర్గాల నుంచి అగ్రవర్ణాల వరకు దేశంలో ప్రతి వర్గానికి చెందిన ప్రజలకు తన అక్షరంతో స్వేచ్ఛను కల్పించిన మహనీయులు అన్నారు.మన దేశంలో ప్రతి పౌరుడు ఈరోజు అనుభవిస్తున్న హక్కులు అంబేద్కర్ వల్లే అని చెప్పారు.ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు.త్వరలోనే తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా వర్గీకరణ కోసం కార్యచరణ చేపడుతామన్నారు. అంతకుముందు గ్రామంలో మంద కృష్ణ మాదిగకి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో కురివెళ్ల బాను ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ జై భీమ్ అధ్యక్షులు,ప్రముఖ వైద్యులు డాక్టర్ కోట రాంబాబు,పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కూరపాటి సునీల్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షులు కొండూరు రాజేష్. ఎమ్మార్పీఎస్. ఎంఎస్పి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో రాష్ట్ర అవతరణ వేడుకలు

**పెద్దపల్లి, జూన్ 2 (యదార్థవాది)** పట్టణంలో గల గాంధీ విగ్రహం వద్ద జెండా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి, జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ కి ధన్యవాదాలు తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నిరుద్యోగ సమస్య తీరుతుంది అని అనుకుంటే, అది నిజం కాలేదని, మరియు తెలంగాణ వస్తే పేదవారి బ్రతుకులు మారుతాయి అని ఆకాంక్షిస్తే, ఈ టిఆర్ఎస్( బిఆర్ఎస్) ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది అని అన్నారు. నూతనంగా రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ పూర్తిగా అప్పుల ఊబిలోకి కూరుకుపోయింది అని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భుషనవేని సురేష్ గౌడ్, మండల అధ్యక్షులు కడార్ల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ



గోపగాని సారయ్య గౌడ్, కౌన్సిలర్స్ బూతగడ్డ సంపత్, తూముల సుభాష్, మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, బొంకూరి అవినాష్, సర్వర్, కొమ్ము శ్రీనివాస్, నదీమ్, ఖాజా, గంగుల వెంకటేష్, వేముల రాజు, నాంసాని శ్రీనివాస్, హకీమ్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలను.. భ్రమల్లో ముంచుతున్న పాలకులు



### సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకలు

**గోదావరిఖని, జూన్ 2 (యదార్థవాది)** నిజాం నవాబు చేతిలో అనేక ఆకృత్యాలకు అవమానాలకు బలవుతున్న ప్రజలను నిజాం నవాబు నుండి విముక్తి కలిగించింది కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర నాయకులు కే.స్వామి, రాష్ట్ర సభ్యులు గోషిక మోహన్, జిల్లా మాజీ కార్యదర్శి గౌతమ్ గోవర్ధన్, ఏఐటియుసి బ్రాంచి ఉపాధ్యక్షులు రంగు శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం స్థానిక భాస్కరరావు భవన్ లో సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాను సిపిఐ నగర కార్యదర్శి కే.కనకరాజ్ ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ ఒక్కడి వల్లనే రాలేదని సబ్బండ వర్ణాల ప్రజలు ఉద్యమం చేస్తేనే వచ్చిందని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో ఇంకా అనేక వాగ్దానాలు చేసిన కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించారని ఆరోపించారు. బంగారు తెలంగాణ అంటూనే ప్రజలను భ్రమల్లో ఉంచుతున్నాడని ఆరోపించారు. తెలంగాణ కోసం మొదట నుండి పోరాడింది, త్యాగాలు చేసింది కమ్యూనిస్టులేనని అన్నారు. తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలను విస్మరించడం బాధాకరమని అన్నారు. మలిదశ ఉద్యమంలో ఉద్యమానికి వ్యతిరేకంగా పనిచేసిన వారిని పార్టీలో చేర్చుకొని ద్రోహులకు క్యాబినెట్లో మంత్రి పదవులు ఇచ్చారని నిజమైన ఉద్యమకారులకు తీరని అన్యాయం చేశాడని ఇది కేసీఆర్ దుర్మార్గపు పాలనకు నిదర్శనమని అన్నారు. సిపిఐ ప్రజల పక్షాన ప్రజల ఆకాంక్షలకు అనుకూలంగా పనిచేస్తుందని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీటిని ఇస్తామని చెప్పిన కేసీఆర్ ప్రాజెక్టు నిర్మించి తన ఫామ్ హౌస్ కు నీటిని మళ్లించాడని ఆరోపించారు. ఇంటింటికి ఉద్యోగం ఇస్తామని వాగ్దానం చేసి తన ఇంట్లో నలుగురికి మంత్రి పదవులు ఇచ్చాడని ఆరోపించారు. ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని చెప్పిన కేసీఆర్ ఏ ఒక్కరికి ఇంతవరకు ఇల్లు ఇవ్వలేదని ఆరోపించారు. దళిత బంధు దగా అయిందని నిరుపేద దళితులకు దళిత బంధు ఇవ్వకుండా కేవలం టీఆర్ఎస్ కార్యకర్తలకే ఇచ్చారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను మార్చుకొని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని అన్నారు. సీపీఐ నగర సహాయ కార్యదర్శి తాళ్ళ పల్లి మల్లయ్య అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రజా సంఘాల నాయకులు మడికొండ ఓదెమ్మ, టి.రమేష్ కుమార్ బి.కనకయ్య, మార్కాపురి సూర్య, రేణికుంట్ల ప్రీతం, ఏర్రల రాజయ్య, చిలుముల రాజయ్య, తాని రాజబాబు, జనగామ జగదీశ్వర్, బూడిద మల్లేష్, అకునూరి శంకరయ్య, గంగారపు చంద్రయ్య, లక్ష్మీనారాయణ, ప్రకాష్, రొంటాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ను ప్రారంభిస్తున్న ఉమెన్స్ వింగ్, సైబర్ క్రైమ్ డిసిపి స్నేహ మెహరా. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎన్. శ్రేయ, అంబర్ పేట స్టేషన్ హౌస్ ఆఫీసర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట్, జూన్ 2 (యదార్థవాది)*



మోకాలి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి. మల్లేష్ జీ ని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి పరామర్శించారు. మల్లేష్ జీ ఆరోగ్య పరిస్థితిని కేంద్ర మంత్రి అడిగి తెలుసుకున్నారు. కేంద్ర మంత్రితో పాటు కార్పొరేటర్ పద్మ వెంకట్ రెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్ రావు, గ్రేటర్ మాజీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

*-బాగ్ అంబర్ పేట్, జూన్ 2 (యదార్థవాది)*

## క్రీడాకారులను అభినందించిన మంత్రి



**నరసింహుల పేట, జూన్ 2 (యదార్థవాది)** మే 31న సీఎం కప్ వాలీబాల్ విభాగంలో లో మహబూబాబాద్ జిల్లా రెండవ బహుమతి పొందిన టీం ను అభినందించిన మంత్రివర్యులు సత్యవతి రాథోడ్, మహబూబాద్ ఎంపీ మాలోత్ కవిత, జిల్లా కలెక్టర్ శశాంక, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, ఎమ్మెల్యే శంకర్ నాయక్, ప్రభుత్వ అధికారులు కోచ్ వీరారెడ్డి టీం సభ్యులను అభినందించారు.

## ఎస్పీ కార్యాలయంలో దశాబ్ది వేడుకలు



**మహబూబ్ నగర్, జూన్ 2 (యదార్థవాది)** మహబూబ్ నగర్ జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు ఎస్పీ నరసింహ శుక్రవారం తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ జాతీయ జండా ను ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఎందరో ప్రాణాల త్యాగ ఫలితం ద్వారా సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించుటకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను పోషించాలన్నారు. శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలలో భరోసా కల్పిస్తూ స్నేహపూర్వక పోలీసుగా చేస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందిస్తునామన్నారు. అధికారులు,సిబ్బంది క్రమశిక్షణ, డ్యూటీ మైండ్, బాధ్యతతో పని చేసి జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలను బాధ్యతతో అందిస్తూ పోలీసుశాఖకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ రాములు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీలు రమణారెడ్డి, లక్ష్మణ్, ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు, ఏవో రుక్మిణి భాయ్, ఇన్స్పెక్టర్స్, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్, ఎస్సైలు ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధిపై.. టేబుల్ బుక్ ఆవిష్కరణ

### కలెక్టర్ అనురాగ్ జయంతిని అభినందించిన మంత్రి



**సిరిసిల్ల, జూన్ 2 (యదార్థవాది)** రాజన్న సిరిసిల్ల జిల్లాలో గడిచిన 9 ఎండ్ల లో జరిగిన అభివృద్ధి పై క్షేత్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా ఉందనీ రాష్ట్ర మంత్రి కే తారకరామారావు అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రాజన్న సిరిసిల్ల, ఏ స్టోరీ ఆఫ్ డెవలప్మెంట్ అండ్ ట్రాన్స్ఫర్మేషన్ అనే శీర్షికతో జిల్లా యంత్రాంగం రూపొందించిన కాఫీ టేబుల్ బుక్ ను మంత్రి కే తారకరామారావు ఆవిష్కరించారు.కాఫీ టేబుల్ బుక్ ను ఆద్యాంతం తిలకించిన మంత్రి కే తారకరామారావు జిల్లా సమగ్ర అభివృద్ధినీ తెలిపే చిత్రాలతో అందంగా ఉందన్నారు. బుక్ రూపకల్పనకు ప్రత్యేక చొరవ తీసుకున్న జిల్లాకలెక్టర్ అనురాగ్ జయంతిని అభినందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మార్గదర్శనం లో రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి పై ప్రత్యేకంగా రూపొందించి ఐ డి ఓ సి లో నిర్వహించిన దశాబ్ది వేడుకలలో ప్రదర్శించిన ఏడు నిముషాల నిడివి గల లఘు చిత్రంను మంత్రి కే తారకరామారావు తిలకించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబు,రాష్ట్ర పవర్ లూం, టెక్స్ టైల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ గూడూరి ప్రవీణ్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు గడ్డం నర్సయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, అదనపు కలెక్టర్లు బి.సత్య ప్రసాద్, ఎన్.ఖీమ్యా నాయక్, ఆర్డీఓ టి.శ్రీనివాస రావు, మున్సిపల్ చైర్ పర్సన్లు జిందం కళా, రామతీర్థపు మాధవి, జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం తదితరులు పాల్గొన్నారు.

